ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గజ్జి శ్రీనివాస్ యాదవ్

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న పాపిరెడ్డి కాలనీ అధ్యక్షుడు శ్రీశైలం తదితరులు

కారును గెలిపిద్దాం.. నగరాన్ని కాపాడుకుందాం

● ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 22: తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, కారును గెలిపించి నగరాన్ని కాపాడుకుందామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ప్రచారం.. బీఎన్‌రెడ్డినగర్‌లోని కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. వేలాది కోట్లతో అభివృద్ధి చేసి ఎల్బీనగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని చెప్పారు. కుల వృత్తులను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. జీవో 118 ద్వారా కాలనీవాసుల రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కారం చేశామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ట్రాఫిక్ కష్టాలను పూర్తిగా తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, సుమన్ గౌడ్, శివశంకర్, రాంబాబు, శ్రీనివాస్, జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

హయత్‌నగర్, నవంబర్ 22: ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గజ్జి శ్రీనివాస్ యాదవ్, పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.3,718 కోట్ల వ్యయంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించి వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకంగా ట్రంక్‌లైన్ నిర్మించామని వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగడానికి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యాల చంద్రశేఖర్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శివారు కాలనీలు అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

వనస్థలిపురం, నవంబర్ 22: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీల అభివృద్ధికి కృషి చేశానని, ఆశీర్వదించి ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. నూతనంగా ఎన్నికైన పాపిరెడ్డి కాలనీ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను కలిసి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులతో మరోసారి అసెంబ్లీకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నానన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, ట్రంక్‌లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేయాల్సి ఉన్న అన్ని పనులనూ పూర్తి చేస్తామన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు తేరటుపల్లి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఆర్.రవినాయక్, కోషాధికారి పి.సోమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి.. సుధీర్‌రెడిని గెలిపించండి

చంపాపేట, నవంబర్ 22: కారు గుర్తుకు ఓటేసి.. సుధీర్‌రెడిని గెలిపించండని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. బుధవారం కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట ఓల్డ్ విలేజీ, రెడ్డిబస్తీ, నెహ్రూనగర్, కటికోనికుంట, ముస్లిం బస్తీ, రామచిలుకలబస్తీ, దాసరిబస్తీ, సుల్తాన్‌వాల్వా రాజిరెడ్డినగర్, రెడ్డికాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, బసిగూడెం జంగారెడ్డి, విజంమూరి రాఘవాచారి, మంద సత్యనారాయణరెడ్డి, మెట్టు వెంకట్‌రెడ్డి, బీసుకుంట్ల సతీశ్‌గౌడ్, ఎండీ ఖాదర్, చంపాపేట యూత్‌వింగ్ అధ్యక్షుడు గంటికోట శ్రీనాథ్, రమాదేవి, కవిత, అంబిక, రజినిరెడ్డి, షన్ను, విజయలక్ష్మి, రాధిక, పుష్ప, ఉష, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం..

ఎల్బీనగర్, నవంబర్ 22: ఎల్బీనగర్ నియోకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార వేగాన్ని పెంచింది. మంత్రి కేటీఆర్ రోడ్ షోతో ఉత్తేజితులైన పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు సాయికుమార్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుమారుడు ప్రీతంరెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా మారుతీనగర్‌లో కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గడ్డిఅన్నారం డివిజన్‌లోని కమలానగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, రమేశ్ ముదిరాజ్, మోతె నాగరాజు, నిఖిల్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కొమ్ము బాబు, ఇటిక్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో..

మన్సూరాబాద్, నవంబర్ 22: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా హయత్‌నగర్ పరిధిలోని వినాయక్‌నగర్ కాలనీ ఫేజ్-2లో బుధవారం మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, అత్తాపురం రాంచంద్రారెడ్డి, సిద్దగౌని నర్సింహ గౌడ్, పారంద నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు

వనస్థలిపురం, నవంబర్ 22: ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ప్రకటించారు. బుధవారం బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీ పరిరక్షణకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా, ఎంపాయీస్, రిటైర్డ్ ఎంప్లాయీస్ ప్రభుత్వ పరిధిలోకి రావడం జరిగిందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 3వేల మంది ఉన్నారన్నారు. వారందరినీ మద్దతు కోరడం జరిగిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కె.కృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కుమారుడు ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



చంపాపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, తదితరులు

బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

న్యూ మారుతీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, బాబు



గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, వెంకటేశ్వర్‌రావు, రమేశ్ ముదిరాజ్



వినాయక్‌నగర్ ఫేజ్-2లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి

PUBLIC NOTICE

The general public are hereby informed that my client, Smt. V.S.S.N.Padmavathi W/o. Late. Sri. Ch. Satyanarayana, R/o. Hyderabad, is intending to purchase the below noted Schedule of Property from its lawful owners and possessors, viz., Smt. Cheguri Bharathamma w/o. Ramulu, aged about 53 yrs., Occu: Agricultural, Resident of 2-33, KADTHAL village & Mandal, Ranga Reddy District, T.S. PIN:509358, and paid substantial amount towards token advance as part of Sale consideration.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of the agricultural land having an extent of Ac.1.03 gts., in Sy.Nos. 99/parts and 101/part, situated at Nyamathapur village, Kadtham mandal, Ranga reddy District, and bounded by :

Boundaries for land adm. Ac.1.00 in Sy.No.99/part: East : Others: Nenavath Mangli & Chathru West : Others : Vallabu Lakshmaiah North : Others: Vallabu Lakshmaiah South : Others: E. Jyothi

Boundaries for land adm. Ac.0.03 gts., in Sy.No.101/part: East : Others: N. Kamli West : Others : V. Anthaiah North : Others: Road South : Others: Cheguri Bharathamma

If any person/persons having any right, interest, title, claim over the said Schedule of Property, may contact the undersigned within 7 (seven) days from the date of the publication of this Notice with documentary evidence, otherwise, my client will proceed further with registration of Sale deed in his favour. Later, if any objection/s raised, it shall be deemed invalid, waived and ignored.

Sd/- PRABHAKARA RAO ADIRAJU
ADVOCATE
H.No.2-26/7, Plot No.15/A, Patiguda, Ragannaguda Post, R.R.Dist.-501510
Mobile:7799557171